# చిన్ననాటి చెలిమి

శ్రీ పి. యస్. ఆర్. కోటేశ్వరరావు

ఆకాశమంతా నీలి మబ్బులతో నిండిపోయింది. మేఘాలు మహావేగంగా పరుగెత్తుతున్నాయి. గగనాన గర్జనలు ఎక్కువైపోయాయి. సాయంత్రం నాలుగున్నర కావొచ్చింది. పాఠశాలలోని పిల్లలు "క్షేమంగా యిల్లు చేరగలమో" అనే దీనవదనాలతో కిటికీలగుండా తొంగిచూస్తున్నారు. చిటపటమంటూ చినుకులూ, గణగణమంటూ గంటా... బెదరిపోయిన కుందేళ్ళలాగా సైకిళ్ళమీద కొందరూ, గొడుగులు వేసుకొని కొందరూ, యిళ్ళకు పారిపోతున్నారు.

భుజాలు చినిగిపోయి అందుకు తోడు గుండీలు లేకుండా జారిపోతూన్న చొక్కా తలమీదికి లాక్కొని, పుస్తకాలు చొక్కా క్రింద దాచుకొని, త్వరగా నడుస్తున్నాడు ఒకవిద్యార్థి. గమనం హెచ్చినకొద్దీ, వర్షపాతం మీరిపోతూంది. పుస్తకాలు, గుడ్డలు, అన్నీ పూర్తిగా తడిశాయి. పాపం! దరిద్రుడు. ఎవ్వరు గొడుగుక్రిందికి రానివ్వలేదు. వెనుక మోటారు చప్పుడైంది. ప్రక్కకు తొలిగాడు. అదేమికర్మమోగాని అతని వెనకాలే వస్తోంది ఆకారు. మీద పడుతుందేమోనని భయపడ్డాడు. పడలేదు. కారుఆగింది.

"వాసూ! కారులో కూర్చో తడుస్తున్నావు."

తలయెత్తి కారులోకి తొంగి చూచాడు. ఎవరు? తన సహపాఠకురాలు విమల. ఇక తప్పదనుకొని మెల్లగా కారులోకూర్చున్నాడు. వాసుయొక్క యింటిముందర కారు ఆగింది. వెళ్ళివస్తానన్నట్టుగా దృష్టిసారిస్తూ విమలవంక చూచాడు.........

వాసు చాల పేదకుటుంబీకుడు. పాఠశాలలో ఉపాధ్యాయు లందరిచేత మెప్పు పొందగలిగిన విజ్ఞానముంది. అతని తెలివితేటలకు, విధేయతలకూ పంతుళ్ళంతా అతన్ని చాల ప్రశంసిస్తున్నారు. పెన్సలు వుంటే, రబ్బరుండదు. కాగితముంటే కలముండదు. ఎలాగో తంటాలు పడుతూ స్కూలు ఫైనలులోకి వచ్చాడు.

విమలతండ్రి డాక్టరు. ఆమెకూడా స్కూలు ఫైనలు చదువుతోంది. వాసుయొక్క విజ్ఞానానికి ఆమె యెంతో లోలోన

మెచ్చుకుంటూవుంది. తన కేదైన తెలియని పాఠాలుంటే వాసునడిగి తెలుసుకుంటుంది. వాసుమీద విమల కథోవిధమైన "జాలి - దయ" అంకురించాయి. వాళ్ళ తరగతిలో వున్న కోటు, బూటు, సూటు, హ్యాటు, నగైరా చిల్లర వేషగాళ్ళకు వాసు యొక్క చిరిగిన గుడ్డల్ని చూస్తూవుంటే అసహ్యము వేస్తుంది.

పైగా విమల అలాంటి దరిద్రునితో యెంతో చనువుగా మాట్లాడుతూ వున్నందుకు కళ్ళు కుట్టిపోతున్నాయి. అంతతో వూరుకుంటారా? పాటలుపాడడం, ఈలలు వేయడం, సిగరెట్లు పానంజేస్తూ ఆపొగ మేఘాల్ని వారిపైకి ప్రయోగించడం జరుగుతుంది. కాలచక్రం తిరుగుతోంది.

స్కూలుఫైనలు పరీక్షా ఫలితాలు బయటపడ్డాయి. విమల, వాసులు కృతార్థులయ్యారు. విమల హృదయంలో యేదో ఆందోళన చెలరేగుతుంది. "జాలి దయ" అనే రెండుమాటలు ఆమె హృదయగోళము మీద స్వర్ణాక్షరాలలో చిత్రించబడ్డాయి. వాసుయొక్క కుచేలదృశ్యం కళ్ళకు కట్టి


శ్రీ జయలక్ష్మి ట్రేడింగ్ కంపెని,

ఆంధ్రా చేనేతబట్టలు టోకువ్యాపారం

263, రామనాథపురం రోడ్, మధుర.

మన కొట్టులో 30 × 60. 27 × 54. టాకరు టవలుమడతలు, కన్నకీ ప్రభాత్ టవలుమడతలు, 80 × 80 లో జరీఅంచు ఫాన్సి చీరలు, 80 × 80 లో పూసి, చీరలు. 40s లో మేనకా చీరలు, 80s లో స్పెషల్ రకం నక్కి తానులు, 80s లో వాయిలు గడి & ప్లేన్ షర్టింగు తానులు. వెండి జరిలో తయారయిన కలరుకోడి ప్లేటు కండువాలు, పంచలు, తెల్లపేటులో కండువాలు, పంచలు రకాలు, అసలు ఖద్దరు కండువాలు, పంచలు దొరకును.

కంట్రోలు ధరల మేరకు సప్లయ్ చేయుదుము

S. J. T, Coy., Madura.



TRADE MARK

SIR JAYALAKSHMI TRADING CO.,

WHOLESALE ANDHRA HANDLOOM CLOTH MERCHANTS & MANUFACTURERS

263, RAMNAD ROAD. MADURA.

*Specialists in :*

TAKKAR TOWELS, CHECK TOWELS, 80s FANCY SAREES, JARI DUPPATAS, DHOTIES, NAKKI PIECES, VOIL SHIRTINGS, MENAKA SAREES AND PURE KHADDAR DHOTY & DUPPATAS Etc.

నట్లుగా వుంది. అతన్నిగురించి యేమో ఆలోచనలు చేస్తూవుంది. కాని అవిబయట పెట్టడానికి తల్లిదండ్రుల యెదుట జంకుతుంది. కాలగమనాన్ని అరికట్టగలమా ?

డాక్టరుగారు విమలకు పెండ్లి ప్రయత్నాలు ఆలోచిస్తున్నారు. అనేక సంబంధాలు వస్తూవున్నాయి. సర్వీసు కమీషను దరఖాస్తుల్లాగా వుత్తరాలు నడుస్తున్నాయి. ఇదంతా చూస్తూవుంటే విమల తలలో అనేక తరంగాలు సుళ్ళుతిరిగి అప్పుడప్పుడు పొంగిపోయి కళ్ళవెంట బయటకొస్తున్నాయి. తన మనోవాంఛితాన్ని బయట పెట్టలేకపోతూంది.

చివరికొక మంచి సంబంధము కుదిర్చి శుభలగ్నాన పెండ్లి చేశారు విమలకు. విమల భర్తపేరు సుందర్రావు. ఆయనగర్తపురి కలెక్టరు ఆఫీసులో పెద్దగుమాస్తాగా పనిచేస్తున్నాడు. విమల కొద్దిరోజుల్లోనే అత్తవారియిల్లు చేరుకుంది. సర్వసుఖాలు అనుభవిస్తూంది.

కలెక్టరు ఆఫీసులో క్రొత్తజవాన్ల కొందరిని యేర్పాటు జేశారు. సుందరరావుకి కూడా ఒకజవాన్ని యిచ్చారు. ఇచ్చే జీతము కొంచెమైనా తీరిక లేకుండా పనిచేస్తూ సుందరరావు గారికి ప్రేమ పాత్రుడయ్యారు ఆ క్రొత్త జవాను. కలెక్టరుగారు క్యాంపులో వుండి సుందరరావు గారిని వెంటనే బయలు దేరి రమ్మని కబురంపాడు. ఇంటికి వచ్చి బెడ్డింగ్, సూట్ కేస్ వగైరాలు సర్దుకొని భార్యతో చెప్పితాను భోజనము ముగించాడు. ఆఫీసుకెళ్ళి సామాను వగైరా తెమ్మనిజవాన్ని యింటికి పంపితాను స్టేషనువద్ద కెళ్లాడు. క్రొత్తవాడై నందున జవాను, వెతుక్కుంటూ సుందరరావుగారి యింటికి వచ్చాడు. మెళ్ళోడవాలు, నెత్తిన పెద్ద తలగుడ్డ, భుజాలు చినిగిన చొక్కా, వీటితో ప్రత్యక్షమయ్యాడు జవాను.

విమల జవాన్ని చూడ్డంతోటే, యిదిగో పెట్టే, బెడ్డింగు, యాటిఫిను, ఫ్లాస్కు అంటూపాఠం వప్పగించింది.



IDEAL INSTITUTE LTD., Bombay.

చిత్రం. అంటూ జవానుపెట్టెను తలమీద పెట్టుకోబోయ్యాడు. తలగుడ్డ వూడిక్రింద పడింది. జవాను యొక్క సహజస్వరూపం కొంచెం బయటపడింది. విమల నిశ్చేష్టితురాలైంది. తన కళ్ళనుతానే నమ్మలేకపోయింది. పైట కొంగుతో కళ్లూ, ముఖము తుడుచుకుంది.

"ఎవరు? వాసూ! ఏమిటీ వుద్యోగము—క్షమించు" అంటూ అతని ముఖాన్ని అదోవిధంగా చూచింది. వాసు తన జీవితగాధను చెప్పేశాడు. విమలకు దుఃఖము వచ్చింది. వాసు తలిదండ్రుల్ని కోల్పోయి యేకాకియై, యిట్టి భృత్యజీవనానికి వచ్చినందుకు చాల విచారపడ్డది. వీధిలోవున్న జట్కాను పిలిపించి దానిలో సామాను పెట్టించి స్టేషనుకు పంపింది.

నాలుగురోజుల్లో సుందరరావు తిరిగి వచ్చాడు. తన జవాను వాసును గూర్చి యేకరువు పెట్టింది. అతని నేలాగైనా అనుగ్రహించి మంచిదారికి తేవాలని బ్రతిమాలింది. సుగుణవతియైన విమల మాటలు అంగీకరించాడు సుందర్రావు.

వారము రోజుల్లో వాసుయొక్క జవానువేషము అదృశ్యమైంది. సుందరరావువలె కుర్చీలో కూర్చునేయోగము లభించింది. నెలకు నలుబదిరూపాయలు వేతనముమీద వుద్యోగము ఏర్పాటైంది.

సుందరరావుకు వాసు ప్రాణతుల్యుడైనాడు. వారిస్నేహము నానాటికి హెచ్చిపోయింది. సుందరరావుగారి తరఫునవిద్యావంతురాలైన పిల్లనుకుదిర్చి వాసుకు పెండ్లి చేశారు.

విమల హృదయం నవనీతసమేతం—ఆమె కన్నుల్లో 'దయ' తొణికిసలాడుతూ వుంటుంది—ఆమె విద్యాజ్ఞానము ఆమెలో వున్న సుగుణవల్లికి ఆధారమైంది. విమలకు వాసుపైవుండే ప్రేమ యెలాంటిది? వివేకము నుపయోగించుకొని శీలమును కాపాడుకొని—చిన్ననాటి చెలిమికి వన్నెబెట్టిన విమల చారిత్రము మానవులకు మార్గదర్శకముగదా!

టెలిగ్రాం: "ఖోడే" టెలిఫోన్: "2068"

ఖోడేస్

ఫ్యాన్సీ సిల్క్ డ్రెస్ రిబ్బన్లు ఆకర్షణీయమైన రకాలలో—గట్టి రంగులలో-అన్ని సైజులలోనూ దొరకును.

అలంకరణకు యోగ్యమైనవి.

*Enquire with:—*

**Khoday Ribbon Carbon & Allied Industries**

55 Santhusapet, Bangalore City.